చిత్రహింసలు
పెట్టిన
కట్టుకున్నవాడు
చనిపోతే విచారించాలా ?
లేక మరో నీడను
చేరవచ్చని
ఆనందించాలా ?




# షాక్

ఈ మధ్యనే భాగ్యనగరానికి ఉద్యోగరీత్యా బదిలీ అయి వచ్చిన విశ్వం నా బాల్య స్నేహితుడు కావటం మూలంగా నాంపల్లిలోని వాడి గదికి వెళ్ళడం.... బాల్యస్మృతుల్ని గుర్తు చేసుకుంటూ గంటలకొద్దీ ముచ్చటించు కోవడం నా దినచర్యల్లో ఒకటిగా మారడంతో హఠాత్తుగా ఒకరోజు సుందరం నాకు పరిచయమయ్యాడు.

ఆ రోజు మా చిన్ననాటి సోమశేఖరం మాస్టారి మరణం గురించి మాట్లాడు కుంటూవుంటే గదిలోకి వచ్చిన ఆగంతకుడ్ని తన కొలీగ్ సుందరంగా విశ్వం నాకు పరిచయం చేశాడు.

నేనో రచయితనని 'కిరీటి' అన్న కలంపేరుతో నేను కధలు రాస్తుంటానని తెలుసుకున్న సుందరం అమాంతం నన్ను వాటేసుకున్నంత పని చేసాడు.

ఆనాటి 'చీకటి ఆర్పేసింది' కధ మొదలుకు నిన్న మొన్నటి 'బకారే విచిత్రం' కధవరకూ అతడు అనర్గళంగా మాటాడుతుంటే సుందరం నిజంగా నా అభిమాని సుమా అన్న నిర్ధారణకు వచ్చేసాను.

"కిరీటి.... ఐమీన్ శ్రీపతిగారూ! సామాజిక స్పృహ లోపించిన సాహిత్యం విరివిగా వెలువడుతున్న నేటి రోజులలో ఓ లక్ష్యంతో రచనా వ్యాసంగం చేపట్టిన మీలాంటి రచయితల్ని వేళ్ళమీద లెఖ్ఖపెట్టొచ్చంటే మీరు నమ్మి తీరాలి" అంటూ సాంప్రదాయాల ఇనుప సంకెళ్ళమధ్య నిస్తేజంగా నలిగిపోతున్న



స్త్రీల జీవితాల్లో చైతన్యాన్ని కలిగించాలని, వారి చీకటి బ్రతుకుల్లో చిరుదీపం వెలిగించాలని నేను రచనల ద్వారా చేస్తున్న కృషి నన్నో ఋషిగా నిలబెట్టిందని, నా కలం చాలా బలమైందని అతడు గళమెత్తి స్తుతిస్తుంటే.... నిజం చెప్పొద్దూ నాకు చాలా గర్వం అనిపించింది.

అయినా స్వాతిశయం కనిపించకుండా మొహమాట పడుతున్నట్టుగా మొహం పెట్టాను.

నాటి శరత్‌బాబునుండి నిన్నటి చలం వరకు అతడు ఆగకుండా విషయ విశ్లేషణ చేస్తుంటే అతడోమంచి సాహిత్య విమర్శకుడన్న నిజం ఇట్టే గ్రహించాను"

అలా స్త్రీలపై ఎంతో సానుభూతి చూపిస్తూ మాటాడిన సుందరం "అదేమిటో శ్రీపతిగారూ! ఈ మధ్య వుమెన్ లిబరేషన్ పేరిట వెలుగులోకి వస్తున్న ఒక రకం సాహిత్యం చదివి కొందరు స్త్రీలు బరితెగించిపోతున్నారన్నా మీరు నమ్మి తీరాలి" అంటూ తన ధోరణి మార్చుకునేసరికి నాకు మరో కొత్త సుందరం దర్శనం అయినట్టనిపించింది.

"అంతెందుకు....యీ మధ్యనే మేము న్యూ నల్లకుంటకి ఇల్లు మార్చాంలెండి....అక్కడ మాకు ఓ ఆరిళ్ళ అవతల కమలనే ఓ వితంతు వుందట... భర్తపోయి కనీసం ఆరునెలలుకూడా కాలేదట. అప్పుడే ఓ బ్రహ్మచారి గాడితో సంబంధం పెట్టుకోవడమే గాకుండా అర్జెంటుగా వాడ్ని పెళ్ళికూడా చేసేసుకుందట"

ఇన్ని 'ట'ల మధ్య ఇంతనిక్కచ్చిగా తన అభిప్రాయం చెప్పిన సుందరం అమాంతం నా దృష్టిలో పిపీలక ప్రమాణానికి దిగజారిపోయాడు.

ఇప్పటివరకు స్త్రీలంటే ఎంతోజాలి చూపిన వ్యక్తి, స్త్రీల కన్నీళ్ళకెంతో కలత చెందుతున్నట్టనిపించిన మనిషి. స్త్రీల అగచాట్లను సాహిత్యం ద్వారా దర్శించి దారుణంగా బాధపడిపోయిన సుందరం వాస్తవంలో ఇంత సంకుచితంగా ఆలోచిస్తాడని నేను అనుకోకపోవడంతో కొంత కలవరపడిన మాట నిజమే....

"చిరు రంధ్రాల ద్వారా పగటి వెలుగును సునాయాసంగా గుర్తించినట్టే, ఓ చిన్నమాట ద్వారా మనిషి గుణగుణాలనూ దర్శించవచ్చు" అన్న 'స్మైల్స్' మాటలు గుర్తుకొచ్చాయి....

పైకి ఎంత సంస్కారవంతుడిలా కనిపించినా సుందరం కూడా పురుషాహంకారానికి ప్రతీకే....

వికృష్ట విశ్వాసాలగురించి ఎంత నీచంగా మాటాడుతున్నా సుందరం కూడా మౌఢ్యానికి మరో రూపమే....

నథింగ్ బట్ స్ప్లిట్ పర్సనాలటీ....

కొన్ని క్షణాలపాటు మా మధ్య నిశ్శబ్దం....

సమాధానం చెప్పాలా వద్దా అని కొన్ని లిప్తలపాటు మథన పడ్డాను....

ఒక్క మాటతో సుందరాన్ని ఖండించవచ్చు.

ఒక్క చూపుతో సుందరం సిగ్గుపడేట్టు చేయొచ్చు....

కానీ అందరిలో ఎందరో సుందరాలు మనకు నిత్యం తారసపడుతూనే వుంటారు....

కాబట్టి సుందరాన్ని ద్వేషించి లాభం లేదు....

సహేతుకంగా, హేతుబద్ధంగా అతన్ని ఒప్పించాలి....

కనీసం ఈ ఒక్క సుందరాన్ని....

అంతవరకు మౌనంగా కూర్చున్న విశ్వం కదిలి స్విచ్ ఆన్ చేయగానే గదిలోని మసకచీకటి తొలగిపోయింది.

'మిస్టర్ సుందరం.... హఠాత్తుగా మీరు వాక్రుచ్చిన అభిప్రాయం ఎంత వరకూ సమంజసమో అసంబద్ధమో నేను చెప్పడం లేదుగాని నాకు తెలిసిన ఓ వాస్తవ గాథను మీ ముందుంచుతున్నాను అంతా విన్నాక మీ అభిప్రాయం చెప్పాలి....యునో సమ్ హౌ ఐ డోంట్ లైక్ ఇంటర్రప్షన్ ఇన్ ది మిడిల్"

నా కంఠం అనుకోని విధంగా గాంభీర్యాన్ని ప్రదర్శించేసరికి అలాగే నన్నటు తలూపాడు సుందరం.

* * *

"డేమ్ ఫూల్.... ఈ సంగనాచి ఏడుపులు నా కిష్టం వుండదని నీకెన్ని సార్లు చెప్పాలి....గో ఎవే"

దభీమన్న చప్పుడు....

మరుక్షణం సన్నగా మూలుగు లాంటి ఏడుపు....

వులిక్కిపడి నిద్రలేచాడు ఆ ఇంటికి మూలగా ఓ గదిలో అద్దెకుంటున్న శంకరం....

స్తబ్ధంగా వుండిపోయాడు కొన్ని క్షణాలపాటు....

అతడికి ఆ అర్ధరాత్రి ప్రహసనం క్రొత్తకాదు....

ఆ గదిలోకి దిగిన పదిహేను రోజులనుండి నిత్యం చూస్తున్న వ్యవహారమే....

అపరాత్రివరకూ క్లబ్బులంటూ పేకాటలంటూ ఆ ఇంటి యజమాని రామనాథం తిరిగి రావటం, అంతసేపూ ఎదురుచూస్తూ కూర్చున్న అన్నపూర్ణ అన్నం తినమని ప్రాధేయపడుతుంటే నిర్లక్ష్యంతో నెట్టికొట్టి బాధపెట్టడం శంకరానికి తెలిసిన విషయమే....

---

## అమాయిక హత్య



కోర్టులో సోంబాబుపై విచారణ జరుగుతోంది.

"నువ్వు రాంబాబును కావాలనే కత్తితో పొడిచావు" దబాయిస్తున్నాడు లాయరు.

"అబ్బే...లేదండీ నేను కత్తితో ఆడుకుంటున్నానండీ. ఇంతలోనే రాంబాబు ఎక్కడనుంచో పరిగెత్తుకుంటూ వచ్చి నా కత్తిమీద పడ్డాడండీ. అంతే.... చచ్చిపోయాడండి" అమాయకంగా జవాబిచ్చాడు ముద్దాయి సోంబాబు.

—కాంబకాన శ్రీనివాసరావు (వైజాగ్)

---

బాధగా కణతలు నొక్కుకుంటూ అసహాయంగా వుండిపోయాడు....

ఒక్కోమారు మధ్యకు వెళ్ళాలని అతడెంతో పాశవికంగా ప్రవర్తిస్తున్నదీ వివరించాలనీ అనిపిస్తుందేది....

కాని దాని మూలంగా ఆమె పరిస్థితి మరింత విషమిస్తుందే తప్ప ప్రయోజనం శూన్యమని భావించి ఊరుకునేవాడు.

'నాతి చరామి' అంటూ అగ్నిసాక్షిగా ప్రమాణం చేసి నీతి బాహ్యుడిగా బ్రతికే పురుషుడ్ని నిలదీయని సిక్కృష్ట సంప్రదాయాలని, భర్త కొట్టినా తిట్టినా ఆడది అణగారి పడివుండాల్సింది అతని పాదాల నీడనే అంటూ హేయమైన సంస్కృతిని ప్రవచించే పురాణాలకు పుట్టిల్లయిన పవిత్ర భారతదేశాన్ని తిట్టుకుంటూ తల్లడిల్లిపోవడం అలవాటు చేసుకున్నాడు

"ఏమండీ...."

"శంకరం ఆలోచనలు చెదిరిపోయాయి....

సభ్యత కాదనిపించినా కిటికీలోనుండి అటువేపు చూసాడు అలవాటుగా

"ఏమండీ....నామీద కోపం వుంటే మాత్రం అన్నమేం చేసిందండీ ... లేవరూ .."

తాగిన నిషాలో, బోర్లా పడుకున్న భర్తను 'భోజ్యేషుమాత'లా బ్రతిమలాడుతోంది.

"చెప్తుంటే నీక్కాదూ....

బలంగా అతడు విసిరినచేయి ఆమె చెంపకు తగలటంతో ద్వారబంధంపై పడి బాపురుమంటూ చదికిలపడిపోయింది

కసిగా ముందుకు కదలబోయిన శంకరం భేశమనిపించిన సంస్కారం కాళ్ళను కట్టేయడంలో శిలలా మిగిలిపోయాడు"

"పర్రిమురాలా.... ఇంకా ఎన్నాళ్ళు నన్నిలా వేపుకతింటావు ...శనిలా దాపురించావు...."

"ఏమండీ.... మీకు నేనే విధంగానూ అడ్డు రాదండీ....కావాలంటే మీరు కోరుకున్న ఆ అమ్మాయినే తెచ్చుకోండి.... కాకపోతే మీ యింటిలో దాసిగానైనా బ్రతికే కొద్దిపాటి చోటివ్వండి ...అది చాలండీ"

"నువ్వు బ్రతికుండగా అది ఇక్కడికెలా వస్తుందీ"

"అయితే గుక్కెడు విషమిచ్చి చంపండీ...."

"అదేదో నువ్వే చేసుకోవచ్చుగా"

"నేను చావలేనండీ .... ఎప్పటికైనా మీరు మారతారని మరి మీ మనసులో కొద్దిపాటి స్థానాన్నైనా ఇస్తారని దురాశపడే యీ దేశపు సగటు ఆడదాన్ని....కట్టుకున్న వాడితో కూతురు సుఖంగానే కాపురం చేస్తోందని కన్నవాళ్ళను భ్రమపెడుతూ ఆ భ్రమలోనే వాళ్ళు బ్రతుకును వెళ్ళమార్చాలని కోరుకునే ఓ అభాగ్యపు ఆడపిల్లని.... అందుకే చావాలనిపించినా ....చచ్చి .... నా మీదే ఎన్నో ఆశలు పెట్టుకుని బ్రతుకుతున్న నా కన్నవాళ్ళను చంపలేకపోతున్నాను"

"యత్రనార్యస్తు రమన్తే పూజ్యన్తే తత్రదేవతాః" అన్న మనుధర్మస్మృతికి జన్మనిచ్చిన పవిత్ర భారతదేశంలోని ఓ అభాగ్య స్త్రీ ఆక్రందన అది....

స్త్రీ జనోద్ధరణకై తమ జీవితాలని తర్పణంగా పెట్టిన రాంమోహనరాయ్, కందుకూరి, గురజాడలు పుట్టిన యీ నేలపై యుగాల తరబడి అలలుచిందించే అశ్రువులవి....

పరిష్కారంలేని సమస్య....

జవాబు దొరకని ప్రశ్న....

రోజులు దొర్లిపోతున్నాయి....

ఋతువులు మారుతున్నా ఆమె బ్రతుకులో మార్పులేదు. కాలేజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న శంకరాన్ని వేధిస్తున్న ప్రశ్న అది.

ఎన్నోమార్లు ఆమెను ఓదార్చాలనుకున్నాడు.

రాత్రి అసలు ఏమీ కానట్టుగానే ప్రవర్తిస్తూ పగలు ఆఫీసుకు వెళ్తున్న భర్తను చూస్తూ ద్వారం దగ్గరే నిలబడడం అపరాత్రి వరకూ తిరిగిరాని భర్తకోసం అసురసంధ్యవేళనుండే నిరీక్షిస్తూ నిలబడటం గమనిస్తూ ఆమె సహనానికి శంకరం ఎంతో ఆశ్చర్యపోయేవాడు.

అక్కడి పరిస్థితుల్ని చూసి తట్టుకోలేక, అశక్తుడిలా వుండలేక ఎన్నోమార్లు 'రూం' ఖాళీ చేయాలనుకున్నాడు.


కాని ఏదో తెలియని ఆవేశం ఆవేదన ఆమెకు తను అండగా నిలబడాలన్న పిచ్చికోరిక అతడినీ ప్రయత్నం నుండి విరమింపచేస్తుందేవి

అయితే ఒకనాటి అర్ధరాత్రి అతడు చూసిన సంఘటన అతడ్ని మరింత కలవరపరచింది

అది ఆమె భర్త మరో స్త్రీని తెచ్చుకుని ఆమెను బలవంతంగా బయటకునెట్టి గడియ పెట్టుకోవడం

అది ఒక్కరోజు మాత్రమే కాదని చాలా రోజులకు అది మొదటిరోజు

## బరువుగల కవలలు



కవల పిల్లలు ఎందరో ఉన్నారు కానీ 'బిల్లీ లియాన్', 'బెన్నీలాయిడ్' అనే గడుగ్గాయిలు మాత్రం ఓ రికార్డును సృష్టించేశారు. అమెరికాకు చెందిన ఈ కవలలు 1946వ సంవత్సరం డిసెంబర్ ఏడవ తేదీన పుట్టారు. 1979వ సంవత్సరం జూలైలో వీరిద్దరి బరువు (కలిపి) దాదాపు పదిహేనువందల పౌండ్లు ఈబరువును ఇంకా పెంచేవారేమో కానీ.... బిల్లీ అదే సంవత్సరం జూలై పద్నాలుగున దురదృష్టవశాత్తూ చనిపోయాడు ఏది ఏమయినా ఏ కవల పిల్లలూ.... ఇంతవరకూ ఇంత ఎక్కువ బరువు లేనట్టు ప్రపంచ రికార్డు పుటలు చెప్తున్నాయి

—ఆర్భయన్

మాత్రమేనని ఎన్నో రోజుల తర్వాత తెలుసుకున్నాడు.

అప్పటికీ ఎదురు తిరగకుండా ఎప్పుడూ ఏడ్చుకుంటూ కూర్చునే అన్నపూర్ణంటే కోపంతో కూడిన జాలిలాంటిది కలగడంతో ఎలాగైనా ఆమెతో మాటాడా లనిపించింది.

కాని ఎప్పుడూ ఎదురుపడగానే ముడుచుకుపోయే ఆమెతో ఎలా మాటాడాలో అర్థంకాలేదు.

చివరికి ధైర్యంచేసి ఆమె భర్త ఆఫీసుకు వెళ్ళాక నెల అద్దె యిచ్చేనెపంతో వెళ్ళి తలుపుతట్టాడు.

తనకెందుకిస్తున్నారన్నట్టుగా చూస్తున్న అన్నపూర్ణకు డబ్బు అందిస్తూ "నేను ఇచ్చేద్దామను కుంటుండగానే మీ వారు ఆఫీసుకు వెళ్ళిపోయారు" సంజాయిషీ ఇచ్చుకుంటున్నట్టుగా అన్నాడు.

ఆమె చెంపలపై కన్నీటి చారికలు, కళ్ళకింద నల్లటి చారలు చూస్తుంటే కొన్ని క్షణాలపాటు అతడి గొంతు పెగల్లేదు.

"చూడండి"

వెనక్కి తిరగబోయిన ఆమె ఆగి ఏంటన్నట్టుగా చూసింది.

అతడి కళ్ళల్లోని ఆర్ద్రతను భరించలేనట్టుగా తలవాల్చుకుంది.

"మీరు మరోలా అనుకోరని...."

సంభాషణ ఎలా ప్రారంభించాలా అన్న సంశయం. తనను ఎక్కడ అపార్థం చేసుకుంటుందోనన్న భయం.

"కావాలని కాకపోయినా ప్రతిరోజూ జరుగుతున్న గొడవలని ప్రత్యక్షసాక్షిగా గమనిస్తున్న వాడ్ని.... ఇలా మీలో మీరు మథనపడే కంటే మీ వాళ్ళనిగాని మీ వారి తరపు వాళ్ళనిగాని పిలిపించి మీ సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం వెదుక్కుంటే బెటర్ కదూ"

అతడికి తెలిసిపోయినందుకు సిగ్గో, ఓదార్పుగల ఓ అండ దొరికినందుకు దుఃఖమో మరి ఉబికి వస్తున్న కన్నీటిని మునిపంట అదిమిపెట్టాలని విఫల ప్రయత్నం చేసింది.

నేలపైకి జారుతున్న కన్నీళ్ళను చూస్తూ అనవసరంగా ప్రసక్తిని తెచ్చి ఆమెను బాధపెట్టానేమో అనుకున్నాడు.

వెక్కి వెక్కి ఏడుస్తున్న ఆమెను పసిపిల్లలా లాలించాలన్న ఉద్వేగం.

"చూడండి.... ప్లీజ్ .... అలా బాధపడకండి...."

"నాకు మిగిలింది అదొక్కటే...."

"నో నో.... ప్రతి సమస్యకీ కన్నీళ్ళే పరిష్కారమార్గమైతే ఈ లోకంలో ఎందరు ఆర్తులు వుండేవారు కాదు చీకటిలో మిగిలి వెలుగే రాదనుకోవడం నిరాశ...."

"నేను వెలుగు కోరుకోవడం దురాశ"

"అసలు ఆశంటూ వుంటే చాలు చిమ్మ చీకటిలో సైతం చిరుదీపం వెలిగించుకోవచ్చు...."

వెత్తున్న శంకరాన్ని ఉలిక్కిపడినట్టుగా చూసింది.

* * *

"అదే వాళ్ళ తొలి పరిచయం"

"ఆ తర్వాత...." ఉత్సుకతగా అడిగాడు సుందరం.

"అన్నపూర్ణ భర్త ఒకనాటి అర్ధరాత్రి మత్తుగా తాగి స్కూటర్ నడుపుతూ ఓ లారీ ఏక్సిడెంట్‌లో మరణించాడు"

"అమ్మయ్య.... ఆ విధంగా ఆవిడ కష్టాలు గట్టెక్కాయన్నమాట .... మరి ఆమె ..."

"కొంతకాలం ఓదార్పుతో మళ్ళీ మనిషి కాగలిగింది .... అతడిచ్చిన ప్రోత్సాహంలో అతనికి మరింత దగ్గరైంది"

"దగ్గర కావడమేమిటి సార్.... పెళ్ళి చేసుకుంటే బాగుండేది"

"ఎవర్ని

"శంకరాన్నే.... నిజం సార్,.. ఆ దరిద్రుడ్ని కట్టుకున్నాక ఏం సుఖపడింది. అసలెప్పుడో బరి తెగించి మరో దారి చూసుకోవాల్సింది.... మరీ అమాయకురాలు కాబట్టి అన్నాళ్ళు ఆగింది" ఆవేశంగా సుందరం చెప్పుకుపోతుంటే విచిత్రంగా చూసాను

"ఇందులో మాత్రం మీ ఊహ కరెక్ట్ మిస్టర్ సుందరం"

"అంటే"

"అన్నపూర్ణ శంకరాన్ని పెళ్ళి చేసుకుం"

"...సిలింది పాపం.... ఆవిడ జీవితానికో మంచి అండ దొరికింది" పగలబడి నవ్వాను....

అర్థం కానట్టు చూస్తున్న సుందరాన్ని ఎగతాళి చేస్తున్నట్టుగా పడీపడీ నవ్వాను....

"చూశారా మిస్టర్ సుందరం.... మనిషి ఎంత విచిత్రంగా ప్రవర్తిస్తాడో ఓ సినిమాలోని నాయిక పురుషుడి మూలంగా పడుతున్న కష్టాలను చూసో, ఓ కథలోల స్త్రీ పాత్ర భర్తవలన అనుభవిస్తున్న బాధల్ని చదివో విపరీతంగా చలించిపోతాం. ఆ స్త్రీ ఎదురు తిరిగి సుఖపడితే బాగుణ్ణు అని ఉద్రేకపడతాం ....దారుణమైన కట్టుబాట్లతో స్త్రీని అదుపులో పెట్టాలని ప్రయత్నించే సంఘాన్ని చాకిరేవు పెట్టాలని వీరావేశంతో ఊగిపోతాం.... కాని అలాంటి స్త్రీయే నిజజీవితంలో తారసపడితే ఐమీన్ భర్తను కాదని మరో పురుషుడి అండను కోరుకుంటే బరి తెగించిన ఆడదని, కులటని, పతితని బలంగా ముద్రవేస్తాం..."

సుందరం తల సిగ్గుతో వాలిపోయింది

అయితే మీరు చెప్పింది కథా? వట్టి కథేనా సార్"

"కాదు... యదార్థగాథ...."

"అయితే అన్నపూర్ణ...."

"మీరు ఇందాక చెప్పిన ఆ బరి తెగించిన కమల...."

"ఆవిడ మీకు తెలుసన్నమాట...."

"ఎందుకు తెలీదు.... నేం చెప్పిన కథలోని శంకరాన్ని ఆవిడ్ని కట్టుకున్నవాడ్ని నేనే అయినపుడు...."

"ఆఁ...."

స్పృహ తప్పిపోతున్న సుందరాన్ని విశ్వం అమాంతం వాటేసుకున్నాడు.

*